## విలేకరులు కావలెను

ప్రతిజ్ఞ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలలో జిల్లా రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జులు, మండలాలవారిగా విలేకరులు కావలెను. అనుభవం కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి
వేణు
**7032356032**



# ప్రతిజ్ఞ

తెలుగు దిన పత్రిక
ప్రజాహితం - మా అభిమతం





PUBLISHED FROM : హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, గుంటూరు, విజయవాడ, రాజమండ్రి | ఎడిటర్ : మోదుగు వేణు | బుధవారం 8 జూలై 2026


## కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

హైదరాబాద్, జులై 07:
కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ లోపాలు, ప్రస్తుత పరిస్థితులు, ప్రాజెక్టు రీడిజైన్, నిర్మాణంలో అవినీతి వంటి అంశాలను ప్రజాభవన్ వేదికగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ లోపాలు, ప్రస్తుత పరిస్థితులు, ప్రాజెక్టు రీడిజైన్, నిర్మాణంలో అవినీతి వంటి అంశాలను ప్రజాభవన్ వేదికగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆనాడే రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ అభ్యంతరం తెలిపిందని.. ఆ కమిటీ నివేదికను కేసీఆర్ తొక్కిపెట్టారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కేసీఆర్ తనకు నచ్చినట్లు రిపోర్టు వచ్చేలా బాధ్యతలను వ్యాప్కోస్‌కు అప్పగించారని సీఎం రేవంత్ ఆరోపించారు. రూ.38 వేల కోట్లు ఖర్చయ్యే ప్రాజెక్టును రూ.లక్ష కోట్లకు పెంచారని ఆయన విమర్శించారు. నివేదిక మారినా ఆయకట్టు ఏ మాత్రం మారలేదన్నారు. ప్రాజెక్టుపై కొన్ని అపోహలను ప్రతిపక్షం సృష్టించిందని, అవి తప్పని అన్ని ఆధారాలతో సహా చూపించామన్నారు. ఈ మేరకు కాళేశ్వరంపై నిపుణుల కమిటీ నివేదికను ప్రజల ముందుంచామని రేవంత్ పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జలయజ్ఞంలో భాగంగా ఆనాడు తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును తలపెట్టారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. తుమ్మిడిహెట్టి ద్వారా తాగు, సాగునీరు, పరిశ్రమలకు నీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుగా ఆనాడు నామకరణం చేశారని,




16 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారని చెప్పుకొచ్చారు. అయితే, మహారాష్ట్రలోని కొన్ని గ్రామాలు ముంపునకు గురవుతాయని అభ్యంతరాలు వచ్చాయని ఆయన తెలిపారు. ఉత్తర తెలంగాణ నుంచి దక్షిణ తెలంగాణ వరకు గోదావరి నీటిని తరలించాలని ఆనాడే వైఎస్ఆర్, కాంగ్రెస్ కృషి చేసిందని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కమీషన్ల కోసం కేసీఆర్ ప్రాజెక్టు రీడిజైన్ చేశారని ఆరోపించారు.కేసీఆర్, కేటీఆర్ ఇంజనీర్లు కాదని, మానిప్యులేటర్లని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహించారు. అబద్ధాలతో మభ్యపెట్టడమే వారిద్దరి నైపుణ్యమని ఎద్దేవా చేశారు. ఆ విషయంలో వారికి వారే సాటి అని ఎద్దేవా చేశారు. మరోవైపు ప్రాజెక్టు అంచనా రూ.1.47 లక్షల కోట్లకు చేరిందని కాగ్ తెలిపిందన్నారు సీఎం. అబద్ధాల రావుల మాటలను నాటి గవర్నర్ నమ్మారని ఆయన చెప్పుకొచ్చారు. డబ్బులు కొల్లగొట్టాలన్న ఆశతో ప్రాజెక్టును ప్రారంభించారని సీఎం రేవంత్ ధ్వజమెత్తారు. పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులను తీసుకొచ్చి మరీ యజ్ఞాలు చేశారని విమర్శించారు. కట్టిన ఏడాదిలోపే మేడిగడ్డ కుంగిపోయిందని, నాటి ప్రాజెక్టు ఏఈనే లోపాలను బయటపెట్టారన్నారు. సమస్యను గుర్తించకపోవడం వల్లే కూలిపోయిందని, 2022లో వరదలకు కన్నెపల్లి పంప్‌హౌస్ మునిగిపోయిందన్నారు.

2023 అక్టోబర్‌లో ఆరు పిల్లర్లు కూలిపోయాయని, బ్యారేజీలు, డ్యామ్‌లు కడితే 25 శాతం చొప్పున నింపుతారని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. అయితే, కేసీఆర్ మాత్రం కట్టిన ఏడాదికే బ్యారేజీలను నింపేశారన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల కింద ఆయకట్టే లేదని, మేడిగడ్డను చూపించి బంగాళాఖాతాన్ని తెచ్చినట్లు చేశారన్నారు. నీళ్లు నింపడం వల్ల బ్యారేజీలపై ఒత్తిడి ఎక్కువైందని, ఇసుక మీదనే బ్యారేజీలు కట్టడం వల్ల ప్రాజెక్టు కుంగిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాగా, ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు

## గురుకులాలు, హాస్టళ్లలో క్లీన్ అండ్ గ్రీన్‌కు ప్రాధాన్యం: మంత్రి పొన్నం



హైదరాబాద్, జులై 07:
గురుకులాలు, హాస్టళ్లలో క్లీన్ అండ్ గ్రీన్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని ఉన్నతాధికారులకు రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. మంగళవారం ఆయా శాఖల ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. విద్యార్థుల సంక్షేమంపై డీబీసీవోలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. బీసీ స్టడీ సర్కిల్స్ బలోపేతానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

## రైతుకు 'భరోసా'



**-సాగు సీజన్ సమయంలో ఇవ్వడంతో ఆర్థికంగా దన్ను**

ఆసిఫాబాద్‌రూరల్, జూలై 7
జిల్లాలో రైతు భరోసా పథకం అమలు వేగంగా జరుగోతుంది. ఐదు రోజులుగా సొమ్ము రైతు ఖాతాల్లో జమ అవుతుండటంతో అనందం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు ఆర్థికంగా తోడ్పాటుకు రైతుబంధు పథకానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ పథకం కింద ఎకరానికి రూ. ఐదు వేల చొప్పున ఏడాదికి రెండు సార్లు ఇవ్వగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎకరానికి రూ. ఆరు వేలు చేస్తూ రైతుభరోసాగా మార్చింది. ఈ వానాకాలం సీజన్‌కు సంబందించిన రైతుభరోసా సొమ్ము జమ కార్యక్రమాన్ని జూన్ 30న సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆ రోజు నుంచి రోజుకు ఎకరం చొప్పున శనివారం 6 ఎకరాలు ఉన్నవారికి జమ అయింది.

**- వానాకాలం పంటల సాగులో..**

ప్రస్తుతం వానాకాలం పంటల సాగులో రైతులు బిజీబిజీగా ఉన్నారు. వరి, పత్తి వంటి ప్రధాన పంటలతో పాటు ఇతర పంటల సాగు ప్రయత్నాల్లో అన్నదాతలు ఉన్నారు. పంటల సాగుకు రైతులు రూ. వేలల్లో పెట్టుబడులు పెట్టాల్సి వస్తుంది. పెట్టుబడులకు డబ్బులు లేక వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది. అధిక వడ్డీలకు ఒంటిపై బంగారాన్ని తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చి పెట్టుబడులు పెట్టే పరిస్థితులు కూడా గ్రామాల్లో కనిపిస్తాయి. సాగు సీజన్ సమయంలోనే రైతుభరోసా డబ్బులు వేయడంతో అన్నదాతలకు బారీ ఊరటనిచ్చినట్లయింది. గతంలో బీఆర్ఎస్ హయాంలో సమయానికి రైతుబంధు జమ అవగా కాంగ్రెస్ వచ్చాక పలు అవాంతరాలు ఎదురై కొన్ని సందర్భాల్లో రైతుభరోసా సొమ్ము పంటల సాగు పూర్తయి కోతల దశకు వచ్చాక పడింది. అది కూడా ప్రతి రైతుకు కేవలం రెండు ఎకరాలకు మాత్రమే వేశారు. కానీ ఈసారి మాత్రం సీజన్ సమయంలోనే వేయడంతో ఖర్చులకు ఉపయుక్తంగా మారింది. కాగా జిల్లా వ్యాప్తంగా 15 మండలాల పరిధిలో శనివా రం వరకు 1,31,636 రైతులకు రూ. 197.90 కోట్లు జమ అయ్యాయి. ఆసిఫాబాద్ నియోజక వర్గంలో 70,918 మంది రైతులకు రూ. 117.31 కోట్లు, సిర్పూర్ నియోజకవర్గంలో 60,718 మంది రైతులకు రూ. 80.59 కోట్లు శనివారం వరకు 6 ఎకరాల వరకు రైతుభరోసా వేయగా మిగతా మూడు రోజుల్లో తొమ్మిది ఎకరాల వరకు రైతుభరోసా వేసే అవకాశం ఉంది.

## తెలుగు నాటక రంగానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన గుమ్మడి గోపాలకృష్ణ: సీఎం చంద్రబాబు

అమరావతి, జులై 07:
కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డుకు ఎంపికైన ఏపీ నాటక అకాడమీ చైర్మన్, ప్రముఖ రంగస్థ నటుడు గుమ్మడి గోపాలకృష్ణను సీఎం చంద్రబాబు నాయుడు అభినందించారు. మంగళవారం సచివాలయంలో సీఎం చంద్రబాబును గోపాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గుమ్మడి గోపాలకృష్ణకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. రంగస్థల నటనకు కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు రావడం సంతోషకరం అని పేర్కొన్నారు. తెలుగు నాటక రంగానికి జాతీయ స్థాయిలో గుమ్మడి గోపాలకృష్ణ గుర్తింపు తీసుకొచ్చారని గుర్తు చేశారు. గోపాలకృష్ణ ప్రదర్శించే నాటకాలన్నీ ప్రేక్షకాదరణ పొందుతున్నాయని వివరించారు. తెలుగు రంగస్థల కళకు



ప్రతిష్ఠాత్మక గుర్తింపు దక్కడం గర్వకారణం అని పేర్కొన్నారు. తెలుగు నాటక రంగ అభివృద్ధికి గుమ్మడి గోపాలకృష్ణ చేసిన సేవలు ప్రశంసనీయం అని అన్నారు. రంగస్థల కళాకారులకు గుమ్మడి గోపాలకృష్ణ అవార్డు ప్రేరణగా నిలుస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు.

## డిప్యూటీ సీఎం పవన్‌తో సమావేశమైన ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు

**-ఎస్సీ, ఎస్టీ అంత్రపెన్యూర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు.**



అమరావతి:
ఆంధ్రప్రదేశ్‌లోని ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపడుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. అమరావతిలో ఇవాళ (మంగళవారం) ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ అంత్రపెన్యూర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులను ఆప్యాయంగా పలకరించిన పవన్ కల్యాణ్.. వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఓపికగా విని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో పారిశ్రామికవేత్తలు సబ్సిడీల విడుదలలో తీవ్ర జాప్యం, పరిశ్రమల నిర్వహణకు సంబంధించిన పలు సమస్యలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం.. ఎస్సీ, ఎస్టీ అంత్రపెన్యూర్స్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుంటాం. ప్రతి అంశాన్ని సంబంధిత శాఖలతో సమీక్షించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపిస్తాం' అని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సబ్సిడీల అంశాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో పరిశీలిస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో బుధవారం ఎంఎస్ఎంఈ, ఆర్థిక, పరిశ్రమల శాఖల కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పెండింగ్ సమస్యలపై సమగ్రంగా చర్చించనున్నట్లు పవన్ వెల్లడించారు. ఆ సమావేశంలో తీసుకునే నిర్ణయాల ఆధారంగా తక్షణ కార్యాచరణ ప్రారంభిస్తామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకుంటామని, పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# మైదుకూరులో రేపు వైయస్సార్ జయంతి వేడుకలు భారీగా తరలిరావాలని వైసిపి శ్రేణులకు పిలుపు

ప్రతిజ్ఞ పత్రిక జూలై 7, మైదుకూరు నియోజకవర్గం.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య ప్రకటన అమరజీవి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి జయంతి వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలకు ఆత్మీయ ఆహ్వానం! అందరికీ నమస్కారములు, పేదల పెన్నిధి, తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి జయంతి వేడుకలను రేపు మన మైదుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో నిర్వహించబోతున్నాము వైఎస్సార్ ఆశయ సాధనలో భాగస్వాములవుతూ, ఆయనకు ఘన నివాళులు అర్పించేందుకు పార్టీ శ్రేణులందరూ తరలిరావాలని కోరుతున్నాము. కార్యక్రమ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: 1. మండల స్థాయి కార్యక్రమాలు: రేపు ఉదయం నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు మొదటగా మీ మీ మండల కేంద్రాలలో మరియు గ్రామాలలో ఉన్న డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహాలకు పూలమాలలు వేసి, ఆయన చేసిన సంక్షేమ పాలనను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించాలి. 2. మైదుకూరు నియోజకవర్గ ముఖ్య మండలాల్లో నివాళులర్పించే కార్యక్రమం ముగిసిన వెంటనే, నాయకులు మరియు కార్యకర్తలందరూ భారీ ఎత్తున మైదుకూరు పట్టణ కేంద్రంలో ఉన్న వైఎస్ఆర్ గారి ప్రధాన విగ్రహం వద్దకు ఉదయం 10.00 గ.ల.కు చేరుకోవాలి. అక్కడ నిర్వహించే భారీ నివాళి మరియు స్మరణ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి. ముఖ్య అతిథి: ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మన నియోజకవర్గ పెద్దలు, మాజీ శాసనసభ్యులు మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శ్రీ శెట్టిపల్లి రఘురామిరెడ్డి గారు విచ్చేసి, మనకు దిశా నిర్దేశం చేయనున్నారు. హాజరు కావాల్సిన వారు: రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా స్థాయి ప్రతినిధులు, మండల కన్వీనర్లు, జెడ్పీటీసీలు (PTCs), ఎంపీటీసీలు (MPTCs), మాజీ సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు, వైఎస్సార్ కుటుంబ సభ్యులు,



అభిమానులు మరియు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ తమ అనుచరులతో కలిసి ఈ కార్యక్రమానికి తరలివచ్చి, మన మైదుకూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్తాను చాటవలసిందిగా కోరుతున్నాము. ఇట్లు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మైదుకూరు.

# ప్రజాస్వామ్యంలో దేశ భవిష్యత్తును నిర్ణయించే అత్యున్నతమైన పౌరహక్కు ఓటు

-భారత రాజ్యాంగంలోనిఅధికరణ 326 ప్రకారం 18సం,, నిండి వుండాలి

-మధిర మున్సిపల్ వార్డు కౌన్సిలర్ దారా నాగార్జున పిలుపునిచ్చారు

మధిర రిపోర్టర్ జూన్ 7(ప్రతిజ్ఞ పత్రిక)

మధిర : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం మార్పును ఆకాంక్షించే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఓటర్ల జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలి అని మధిర మున్సిపాలిటీ 22వ వార్డు కౌన్సిలర్ దారా నాగార్జున పిలుపునిచ్చారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన తన వార్డులో విస్తృత అవగాహన కల్పించారు. ఓటు నమోదు చిరునామాల మార్పులు సవరణల ప్రక్రియపై ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించారు సందర్భంగా కౌన్సిలర్ నాగార్జున మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటర్ల జాబితాలో పేర్లను సరిచూసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తే ఇప్పటికే ఉన్న ఓట్లు కూడా తొలగిపోయే ప్రమాదం ఉందిబూత్ లెవల్ అధికారులు (బిఎల్ ఓలు) ఇంటికి వచ్చినప్పుడు ఎన్యూమరేషన్ ఫారమ్‌లను తక్షణమే నింపి వారికి



సహకరించాలి అని కోరారు. ప్రజల కోసం అందుబాటులో కాంగ్రెస్ ఏజెంట్లు ఎవరైనా ఫారమ్‌లు నింపడంలో ఇబ్బందులు ఎదుర్కొంటే కాంగ్రెస్ పార్టీ నియమించిన బూత్ లెవల్ ఏజెంట్లను (బిఎల్ ఏ) సంప్రదించాలనివారు ప్రజలకు పూర్తి సహకారాన్ని అందిస్తారని ఆయన భరోసా ఇచ్చారు ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు వార్డు డివిజన్ నాయకులు సువర్ణకంటి రామకృష్ణ పల్లపు యేసు రక్తం చింతల రాము ఎలగందుల ప్రతాప్ పల్లపు రాజేష్ అద్దంకి ఆంజనేయులు అద్దంకి నాగరాజు బూత్ లెవల్ అధికారులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మధిర రూరల్ ఎస్సై విశ్వ తేజ అక్రమ ఇసుక రవాణా మాఫియా పై ఉక్కు పాదం

-మల్లారం క్రాస్ రోడ్డు వద్ద అదుపులో తీసుకున్న రూరల్ ఎస్సై విశ్వతేజ

మధిర రిపోర్టర్ జూన్ 7 (ప్రతిజ్ఞ పత్రిక)

మధిర: మండలంలో అక్రమ ఇసుక రవాణాపై మధిర రూరల్ పోలీసుల దాడి ముగ్గురు అరెస్ట్ ఇసుక టిప్పర్ కారు మొబైల్ ఫోన్లు స్వాధీనం ఖమ్మం జిల్లా మధిర రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లారం క్రాస్ రోడ్ వద్ద 06-07-2026 రాత్రి నిర్వహించిన వాహన తనిఖీలలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు చేపట్టిన తనిఖీలలో ఎస్కార్ట్ వాహనంగా వెళ్తున్న కారును అడ్డగించి విచారించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఇబ్రహీంపట్నం ఇసుక రీచ్ నుండి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తెలంగాణ రాష్ట్రానికి తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు నిందితులు ఒప్పుకున్నారు అనంతరం పోలీసులు వెంబడించి ఇసుకతో నిండిన ఒక టిప్పర్ లారీని పట్టుకోగా మరో రెండు టిప్పర్లు అక్కడి నుండి పరారయ్యాయి. ఈ ఘటనలో కత్రాల గోపి (25) ముక్తవరపు శిఖామణి (36) నారం శెట్టి ఉమా మహేష్ మహేష్ (29)లను అదుపులోకి తీసుకున్నారు నిందితుల నుంచి సుమారు 40 టన్నుల ఇసుక లోడుతో ఉన్న టిప్పర్ లారీ ఎస్కార్ట్‌గా ఉపయోగించిన హోండా ఎక్సెంట్ కారు నాలుగు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక విచారణలో నిందితులు గతంలో కూడా పలుమార్లు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడి ఖమ్మం మరియు పరిసర ప్రాంతాల్లో విక్రయించినట్లు వెల్లడించారు ప్రధాన నిందితుల్లో ఇద్దరు పరారీలో ఉండగా వారి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి అక్రమ ఇసుక రవాణా కేసులో పట్టుబడిన ముగ్గురు నిందితులను మధిర న్యాయస్థానంలో హాజరుపరిచి న్యాయమూర్తి ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. సందర్భంగా వైరా సబ్ డివిజన్‌కు చెందిన ఏసీపీ సారంగపాణి మధిర రూరల్ సీఐ మధు మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ప్రజలు కూడా ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేసి



సహకరించాలని కోరారు సందర్భంగా వైరా ఏసీపీ సారంగపాణి మధిర రూరల్ ఎస్సై విశ్వతేజ మరియు మధిర రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని అబినందించారు.

# ప్రతిష్టాత్మకంగా సర్ ప్రత్యేక ఓటర్ సమగ్ర సర్వే కార్యక్రమం

ఖమ్మం బ్యూరో జులై 7 (ప్రతిజ్ఞ పత్రిక)

ఖమ్మం కార్పొరేషన్: 52 వ డివిజన్ లో సర్ ఓటర్ సమగ్ర సర్వే కార్యక్రమంలో భాగంగా 51, 52 డివిజన్ లో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఖమ్మం నగర కాంగ్రెస్ నాగండ్ల దీపక్ చౌదరి అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో 52 డివిజన్ బూత్ అధ్యక్షులు కొప్పుల లక్ష్మి నరసింహారావు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి సంబంధించిన వివరాలను పరిశీలించి నిర్ణీత కేంద్రంలో ఒటర్ల జాబితా ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో సర్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఓటర్లు అందరూ ఎలాంటి ఇబ్బందులకు గురి కావలసిన అవసరం లేదని, ఓటర్ల జాబితా ప్రక్రియ డోర్ టు డోర్ కొనసాగుతుందని, డివిజన్ ఓటర్లు అందరూ తమ పేరు నమోదు విషయములో తగు జాగ్రత్తలు తీసుకొని మీ ఓటు అమూల్యమైనది కాబట్టి ఓటర్లు మీకు ఇచ్చిన పారాలు క్షుణ్ణంగా పరిశీలించి నింపి మీ ఓటర్ జాబితాలో కొనసాగే విధంగా సలహాలు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ పునుకొల్లు నీరజ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, గ్రంధాలయ చైర్మన్ ఎస్డీ ఖాదర్ బాబా, సర్ జిల్లా ఇన్చార్జి కమర్థపు మురళి 51, 52 డివిజన్



ఇంచార్జ్ ఏలూరు శ్రీనివాసరావు, 52వ డివిజన్ అధ్యక్షులు గడ్డ వెంకటయ్య, 52వ డివిజన్ బూత్ అధ్యక్షులు కొప్పుల లక్ష్మీనరసింహారావు, 51వ డివిజన్ బూతు అధ్యక్షులు కొట్టే నరేంద్ర, ఎస్ డి. జిలాని, ఎస్ డి. దస్తగిరి, కొండలరావు, ఎరుకల రమ్య, ఎస్.కే. సుభాని, గాదరి బాబు, పి రంగి నరసింహారావు వేముల వెంకట్, తుమాటి మధు తదితరులు పాల్గొన్నారు.

# మధిర ప్రజలు క్షేమమే సంక్షేమ అభివృద్ధి

-అభివృద్ధి పనులను పరిశీలించిన ఖమ్మం జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్



మధిర రిపోర్టర్ జూన్ 7(ప్రతిజ్ఞ పత్రిక)

మధిర : పట్టణంలో కొనసాగుతున్న రిటైనింగ్ వాల్ మహాప్రస్థానం అభివృద్ధి పనులు అండర్ డ్రైనేజీ నిర్మాణం అండర్‌గ్రౌండ్ కేబుల్ పనులను ఖమ్మం జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర పరిశీలించారు పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని నాణ్యతతో పాటు నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మధిర మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సామినేని సుజాత మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి రంగా శ్రీనివాసరావుమున్సిపల్ కౌన్సిలర్లు సంబంధిత అధికారులు మరియు ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సందర్భంగా నాయకులు అధికారులు పేర్కొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ SIR కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్ టి ఎస్ దివాకర్

-అర్హులందరికీ ఓటుహక్కు కల్పించడమే లక్ష్యం ఎస్సార్ సమీక్ష లో కలెక్టర్ టి ఎస్ దివాకర్



మధిర రిపోర్టర్ జూన్ 7(ప్రతిజ్ఞ పత్రిక)

మధిర: పట్టణ నందు ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ – SIR కార్యక్రమ పురోగతిని ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ టి.ఎస్. దివాకర ఐఏఎస్ 8వ వార్డులో స్వయంగా పరిశీలించారు. కలెక్టర్ తో పాటు మధిర మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాత 8వ వార్డ్ కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు కార్యక్రమంలో పాల్గొన్నారు. SIR కార్యక్రమంలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ వార్డు నందు ఏర్పాటుచేసిన ప్రత్యేక డ్రైవ్ ను స్వయంగా కలెక్టర్ పరిశీలించారు. పరిశీలనలో భాగంగా BLO ల ద్వారా ఫారం సేకరణ తీరును అడిగి తెలుసుకున్నారు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై ఆరా తీశారు. డాక్యుమెంట్ వెరిఫికేషన్ సక్రమంగా జరగాలని సూచించారు. 100% ఓటర్ నమోదు లక్ష్యంగా పని చేయాలని అధికారులకు ఆదేశించారు మున్సిపాలిటీలో ప్రజలు ఎవరూ మిగిలిపోకుండా తమ వివరాలు SIR ఫారం ద్వారా అప్డేట్ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్వో మరియు వార్డ్ ఆఫీసర్లు బూత్ లెవెల్ ఆఫీసర్లు గ్రామ ప్రజలు హాజరయ్యారు.

# భారతియ జనతా పార్టీ BLA 2 అభ్యర్ధులు మధిర

-SIR మధిర నియోజకవర్గం కన్వీనర్ గా రామిశెట్టి నాగేశ్వరరావు బిజెపి

మధిర రిపోర్టర్ జూన్ 7(ప్రతిజ్ఞ పత్రిక)

మధిర : పట్టణంలో భారతీయ జనతా పార్టీ దీూూ 2 అభ్యర్థుల జాబితా అందజేత సమగ్ర ఓటర్ ప్రక్రియలో (SIR) భాగంగా భారతీయ జనతా పార్టీ మధిర మండల మరియు టౌన్ BLA 2 అభ్యర్థుల జాబితాను నేడు మధిర మండల తహసీల్దారు వారి కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ అందించడం జరిగింది. సమగ్ర



ఓటర్ సర్వే సమర్థవంతంగా జరిగి అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొంది ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగం పొందే విధంగా ఈ సర్వే కి సహకరించే విధంగా పార్టీ ఆధ్వర్యంలోBLA2 అభ్యర్థులను ఎంపిక చేయటం జరిగింది. కార్యక్రమంలో SIR మధిర నియోజకవర్గ కన్వీనర్ రామిశెట్టి నాగేశ్వరరావు బిజెపి మధిర మండల అధ్యక్షులు గడ్డం శ్రీహరి చౌదరి మధిర టౌన్ అధ్యక్షులు శివరాజు సుమంత్ మండల నాయకులు మాదిరాజు సాయి దుగ్గిదేవర మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## మధిర పట్టణంలో అంబేద్కర్ సెంటర్ నందు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ

-మధిర టౌన్ పోలీస్ ఇన్స్పెక్టర్ డి రమేష్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్

మధిర రిపోర్టర్ జూన్ 7(ప్రతిజ్ఞ పత్రిక)

మధిర : పట్టణం లో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం 07-07-2026 న డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ లు చేస్తుండగా ఆంధ్రప్రదేశ్ నందిగామ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మధిర మండలం మడుపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మద్యం సేవించి వాహనాలు నడుపుతూ అంబేద్కర్ సెంటర్ లో తనిఖీ లలో దొరకగా వారిపై కేసు నమోదు చేసి కోర్ట్ కు పంపగా వారికీ మేజిస్ట్రేట్ దీప్తి వేముల జ్యూడిషల్ టఫీఅర్ క్లాస్ మేజిస్ట్రేట్ ఒకరికి 4 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెండింగ్ ఉన్నందున అతనికి 28రోజులు ఒకరికి 10రోజులు సాధారణ జైలు శిక్ష విధించగా వారిని ఖమ్మం జైలు కు పంపటమైనది. కార్యక్రమంలో D రమేష్ పోలీస్ ఇన్స్పెక్టర్ టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధువును ఆశీర్వదించిన బెల్లం వేణు



ప్రతిజ్ఞ ఖమ్మం రూరల్

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ డివిజన్లో గల గుర్రాలపాడు లో తీగల రాము (లేటు) లక్ష్మీల కుమార్తె తీగల వినిత ప్రధానం వేడుకకు ఖమ్మం రూరల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ హాజరై నూతన వధువును ఆశీర్వదించారు... ఈ సందర్భంగా ఆయన నూతన వధువును ఆశీర్వదిస్తూ పిల్లాపాపలతో, సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు హాయిగా జీవించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఆయనతోపాటు ఏడో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ దుంపల గోపి కర్లపూడి శ్రీను, బొల్లం నాగయ్య, కోర్నీ ఉప్పలయ్య, తీగల శివ,బొబ్బల ఉపేందర్, బొబ్బల సైదులు, నూకల నాగేశ్వరరావు, బొబ్బల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల ప్రాంతాల ప్రజలకు 24 గంటల వైద్యసేవలు అందుబాటులో ఉండాలి

-వన మహోత్సవంలో విరివిగా మొక్కలు నాటాలి
-ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి
-పెంబి మండలంలో ఆకస్మిక తనిఖీల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశాలు

ప్రతిజ్ఞ జూలై 07 నిర్మల్ జిల్లా ప్రతినిధి :



మారుమూల ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో 24 గంటల పాటు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం పెంబి మండలంలో ఆకస్మికంగా పర్యటించిన ఆయన ఆరోగ్య కేంద్రం, పాఠశాల, కేజీబీవీ,గ్రామ పంచాయతీ కార్యాలయాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.ముందుగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ఓపీ విభాగం,మందుల నిల్వ గది, ఇతర విభాగాలను పరిశీలించారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని,రోజువారీ ఓపీ నమోదు,వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించి అన్ని రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. వర్షాకాలంలో కాలానుగుణ వ్యాధులు, పాముకాటు కేసులు పెరిగే అవకాశమున్నందున వైద్యులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు తాగునీరు, కూర్చునే సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. మండలంలోని ఆరోగ్య ఉపకేంద్రాల పనితీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, వన మహోత్సవంలో భాగంగా మొక్క నాటి, వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.పదో తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ చదువులో ప్రతిభ కనబర్చాలని, ప్రతిరోజూ తప్పనిసరిగా పాఠశాలకు హాజరుకావాలని సూచించారు.బడికి రాని విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.మందపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, ఎన్యుమరేషన్ ఫారాల ఆన్లైన్ నమోదు వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను తనిఖీ చేసి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగారు.సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులను అభినందించి, క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు.ఈ పర్యటనలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్,జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న,తహసీల్దార్ లక్ష్మణ్,ఎంఈఓ రామ్చందర్,ఎఫ్ఆర్ఓ కల్పనాదేవి,సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేవుడి పేరుతో దోపిడీ? భక్తుల విశ్వాసానికి పరీక్ష!

ఖమ్మం బ్యూరో జులై 7 (ప్రతిజ్ఞ పత్రిక)

వ్యాసకర్త: బస్కీ నాయక్ ఖమ్మం నగరం: భారతదేశం ఆధ్యాత్మిక సంప్రదాయాలకు పుట్టినిల్లు. వేలాది సంవత్సరాల చరిత్ర కలిగిన దేవాలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాదు; అవి భారతీయ సంస్కృతి ధర్మం, దాతృత్వం సామాజిక సేవకు ప్రతీకలు. దేశంలోని కోట్లాది మంది భక్తులు దేవుడిపై అపారమైన విశ్వాసంతో తమ కష్టార్జిత సంపాదనలో కొంత భాగాన్ని హుండీలలో సమర్పిస్తారు. తమ మొక్కులు నెరవేరాలని కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని సమాజం అభివృద్ధి చెందాలని కోరుకుంటూ కానుకలు బంగారం వెండి నగదు రూపంలో విరాళాలు అందిస్తుంటారు. భక్తుల విశ్వాసంతో సమర్పిం చిన ఈ సంపద అత్యంత పవిత్రమైనది. ఆ సంపదను దేవాలయాల అభివృద్ధికి అన్నదాన కార్యక్రమాలకు విద్య వైద్యం గోశాలల నిర్వహణకు ధార్మిక సేవలకు వినియోగిస్తారని ప్రజలు నమ్ముతారు.అయితే ఇటీవలి కాలంలో దేశంలోని కొన్ని ప్రముఖ దేవాలయా లకు సంబంధిం చిన నిర్వహణ ప్రసాదాల నాణ్యత విరాళాల వినియోగం టెండర్ల ప్రక్రియ వంటి అంశాలపై వివాదాలు ఆరోపణలు దర్యాప్తులు ప్రజల్లో చర్చకు దారి తీశాయి. దీంతో భక్తుల్లో సహజంగానే అనేక సందేహాలు వ్యక్తమవు తున్నాయి. తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయానికి సంబంధిం చిన లడ్డూల తయారీలో ఉపయోగించే నెయ్యి నాణ్యతపై గతంలో వివాదాలు రాజకీయ ఆరోపణలు అధికారిక విచారణలు చోటుచేసు కున్నాయి. అలాగే అయోధ్యలోని శ్రీరామ మందిరానికి వచ్చిన విరాళాలు కానుకల నిర్వహణకు సంబంధించి కూడా పలు ప్రశ్నలు ప్రజా చర్చకు వచ్చాయి. ఈ అంశాలపై వివిధ వర్గాలు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశాయి.

అయితే ఏ ఆరోపణైనా సంబంధిత దర్యాప్తు పూర్తి అధికారికంగా నిర్ధారణ అయ్యే వరకు దానిని తుది నిజంగా పరిగణించరాదు.అయితే ఇలాంటి సంఘటనలు ఒక పెద్ద ప్రశ్నను లేవనెత్తుతున్నాయి. భక్తులు సమర్పిస్తున్న ప్రతి రూపాయి ఎక్కడ ఖర్చవు తోంది? హుండీల్లో వచ్చిన ఆదాయానికి పారదర్శక లెక్కలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయా? టెండర్ల కేటాయింపులో నిబంధనలు పాటిస్తున్నారా? ప్రసాదాల తయారీలో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా అమలవు తున్నాయా? దేవాలయాల ఆస్తులు భూములు విరాళాల నిర్వహణపై క్రమం తప్ప కుండా స్వతంత్ర ఆడిట్ జరుగుతోందా? ఇవన్నీ ప్రజలకు తెలియాల్సిన అంశాలే. దేవుడిపై ఎవరికీ అనుమానం లేదు. ప్రశ్నలు దేవాలయాల నిర్వహణపై మాత్రమే ఉన్నాయి. భక్తులు దేవుడిని నమ్మి కానుకలు సమర్పిస్తారు పరిపాలనను కాదు. అందువల్ల ఆ విశ్వాసాన్ని కాపాడాల్సిన బాధ్యత దేవాలయ ట్రస్టులు పాలక మండళ్లు సంబంధిత ప్రభుత్వాలపై ఉంటుంది. ఆరోపణలు వచ్చినప్పుడు వాటిని రాజకీయ రంగు పులమకుండా వేగంగా నిష్పక్షపాతంగా విచారించి నిజాలను ప్రజల ముందుంచాలి. తప్పు జరిగి ఉంటే బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి. ఆరోపణలు అసత్యమైతే వాటిని కూడా పారదర్శకంగా ప్రజలకు వివరించాలి. ప్రజా స్వామ్యంలో పారదర్శకతే విశ్వాసానికి మూలం. కోట్లాది మంది భక్తుల విశ్వాసంతో నడిచే దేవాలయాల్లో ప్రతి రూపాయి వినియోగంపై జవాబుదారీతనం ఉండాలి. హుండీ లెక్కలు వార్షిక ఆదాయం-వ్యయం టెండర్లు కొనుగోళ్లు ఆడిట్ నివేదికలు ప్రజలకు అందుబాటులో ఉండే విధానాన్ని మరింత బలోపేతం చేయాలి. ఆధునిక సాంకేతికతతో డిజిటల్ పర్యవేక్షణ స్వతంత్ర



ఆడిట్ వ్యవస్థలు సామాజిక పర్యవేక్షణ వంటి చర్యలు అమలు చేయడం ద్వారా ప్రజల నమ్మకాన్ని మరింత బల పరచవచ్చు. దేవాలయాలు వివాదాలకు కేంద్రాలుగా కాకుండా ధర్మానికి సేవకు నైతిక విలువలకు ఆదర్శంగా నిలవాలి. భక్తుల విశ్వాసం ఏ సంపదకన్నా గొప్పది. ఆ విశ్వాసాన్ని కాపాడటం ప్రతి దేవాలయ పరిపాలన ప్రతి ట్రస్ట్ ప్రతి ప్రభుత్వానికి అత్యున్నత బాధ్యత. దేవుడి పేరుతో ఎలాంటి అవినీతి అక్రమాలు నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన వ్యవస్థ ఉండాలి. అప్పుడు మాత్రమే దేవాలయాలపై ప్రజల గౌరవం విశ్వాసం మరింత పెరుగుతుంది. భక్తి పవిత్రమైనది. ఆ భక్తిని కాపాడే పరిపాలన కూడా అంతే పవిత్రంగా పారదర్శకంగా ఉండాలి. అదే నిజమైన ధర్మం.

# రోడ్డు సేఫ్టీ అవగాహన కేంద్రాన్ని ప్రారంభించిన డీజీపీ సివి.ఆనంద్

-వాహనదారులకు, ట్రాఫిక్ పోలీసులకు హెల్మెంట్ల పంపిణీ..
-కమ్యూనిటీ పోలిసింగ్ సీసీ కెమెరాలను వర్చువల్ గా ప్రారంభం...

ప్రతిజ్ఞ జులై 7

ప్రజలలో, విద్యార్థులు, వాహనదారులలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచడానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన 'రోడ్డు సేఫ్టీ అవగాహన కేంద్రాన్ని' తెలంగాణ రాష్ట్ర డీజీపీ సివి. ఆనంద్ ప్రారంభించారు. వీటి ద్వారా ప్రాక్టికల్ డెమోలు, సైన్ బోర్డుల గుర్తింపు తదితర అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించి, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరిస్తూ. పలువురు వాహనదారులకు, ట్రాఫిక్ పోలీసులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. వనమహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో పోలీసుల భాగస్వామ్యం ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా నేలకొండపల్లి మండల ప్రజలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకున్న 253 సిసి కెమెరాలను పోలీస్ కమిషనర్ కార్యాలయం నుండి వర్చువల్ గా డీజీపి ప్రారభించారు. గ్రామాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటులో సహకరించిన ప్రజలను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు పాల్గొన్నారు.



# వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణకు ఫుడ్ సేఫ్టీ శాఖ కట్టుబడి ఉంది-ఫుడ్ సేఫ్టీ అధికారి శరత్







ప్రతిజ్ఞ ఖమ్మం, జూలై -07:

వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణకు ఫుడ్ సేఫ్టీ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఇన్చార్జి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఈ. శరత్ తెలిపారు.ఖమ్మం నగరంలోని పిస్తా హౌస్ రెస్టారెంట్లో భోజనం చేసిన అనంతరం తన కుమార్తె అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఒక వినియోగదారుడు చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం సంబంధిత రెస్టారెంట్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, నిల్వ విధానాలు, వంటశాల నిర్వహణ, ఆహార భద్రత ప్రమాణాల అమలును క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీలలో భాగంగా రెండు ఆహార పదార్థాల చట్టబద్ధ (Act) నమూనాలను సేకరించి, విశ్లేషణ నిమిత్తం రాష్ట్ర ఆహార ప్రయోగశాలకు పంపించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి ఫుడ్ సేఫ్టీ అధికారి ఈ. శరత్ మాట్లాడుతూ, ప్రయోగశాల నివేదికలు అందిన అనంతరం వాటిలో తేలిన ఫలితాల ఆధారంగా ఆహార భద్రత ప్రమాణాల చట్టం ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా జిల్లాలోని హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, స్వీట్ షాపులు, ఇతర ఆహార వ్యాపార సంస్థలపై ఫుడ్ సేఫ్టీ శాఖ నిరంతరం తనిఖీలు నిర్వహిస్తోందని తెలిపారు. ఆహార వ్యాపార నిర్వాహకులు పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని తయారు చేసి విక్రయించడంతో పాటు, నాణ్యమైన ముడి పదార్థాలను మాత్రమే వినియోగించాలని, ఆహార భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వినియోగదారులు ఆహారం తీసుకునే సమయంలో పరిశుభ్రత, నాణ్యత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నాసిరకం, కలుషితమైన లేదా గడువు ముగిసిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లయితే వెంటనే ఫుడ్ సేఫ్టీ శాఖ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజారోగ్య పరిరక్షణకు ఎటువంటి రాజీ లేకుండా ఫుడ్ సేఫ్టీ శాఖ చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పౌరసం బంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంచే జారీ చేయనైనది.

# తెలంగాణ స్మార్ట్ పోలీసింగ్ - యూజింగ్ టెక్నాలజీ' దిశగా తెలంగాణ పోలీస్





**-బేసిక్ పోలిసింగ్ పై దృష్టి పెట్టాలి**
**-సమీక్ష సమావేశంలో డీజీపీ సివి. ఆనంద్**
**-'తెలంగాణ స్మార్ట్ పోలీసింగ్ - యూజింగ్ టెక్నాలజీ' అనే లక్ష్యంతో పోలీస్ అధికారులు ముందుకు సాగాలని రాష్ట్ర డీజీపీ సివి. ఆనంద్ అన్నారు.**

ప్రతిజ్ఞ జూలై 7

ఖమ్మం జిల్లా పర్యటన లో భాగంగా మంగళవారం జిల్లాలో శాంతిభద్రతలు, నేర నియంత్రణపై ఎస్పి కాన్ఫిరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. నేరాల నియంత్రణలో పకడ్బందీ చర్యలు, బేసిక్ పోలిసింగ్ పై దృష్టి, కీలక సంస్కరణలపై ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ...పోలీస్ యూనిఫామ్ ధరించటం అదృష్టంగా భావించి..ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యంగా పోలీస్ సిబ్బంది పని చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని కోట్ల మంది జనాభాలో కేవలం 0.16 శాతం మందికే ఈ అవకాశం లభిస్తుందని చెప్పారు. ఆ గౌరవాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీసు అధికారి ప్రజల సేవకు అంకితం కావాలన్నారు.బేసిక్ పోలిసింగ్ పై దృష్టి పెట్టాలని, రాత్రి గస్తీని మరింత బలోపేతం చేసి ఆస్తి నేరాలను అరికట్టాలన్నారు చట్టం అనేది సామాన్యులకు రక్షణ కవచంలా అండగా ఉండాలని, కానీ చట్టాన్ని చేతిలోకి తీసుకునే రౌడీలు, గూండాలకు మాత్రం కఠినమైన పోలీసింగ్ తప్పదనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. అదేవిదంగా సివిల్, భూ వివాదాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ జోక్యం చేసుకోవద్దని,లిస్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఇసుక, మట్టి మాఫియా, రౌడీషీటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. CCTNS 3.0, హాక్ ఐ 3.0, టీజీ కాప్స్ 3.0 వంటి సాంకేతిక వేదికలను సమర్థంగా వినియోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఇకపై ఎఫెక్టివ్ పోలీసింగ్, స్మార్ట్ పోలీసింగ్ సమాజ శ్రేయస్సు, ప్రజలకు భరోసా ఇచ్చే దిశగా తెలంగాణ పోలీస్ ముందుకు సాగుతోందని, ఇందుకు గాను ఆధునిక టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ), సీసీ కెమెరాలు, డేటా అనలిటిక్స్, సాక్ వ్యవస్థలతో, నేరాల నియంత్రణను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. ప్రదానంగా తెలంగాణ రాష్ట్రంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై కఠినంగా వ్యవహరిస్తామని డీజీపీ స్పష్టం చేశారు. ప్రస్తుతం మావోయిస్టుల కంటే గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా పెద్ద సవాల్‌గా మారిందని పేర్కొన్నారు. డ్రగ్స్ నియంత్రణలో ఇప్పటికే ఈగల్ పోలీసు బృందాలు గంజాయి సరఫరా, రవాణా మూలలను కట్టడికి క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయని చెప్పారు. "మాదక ద్రవ్యాలపై యుద్ధం చేయాలి.. భావితరాలను కాపాడాలి" అని స్పష్టం చేశారు. డ్రగ్స్ ముఠాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని, నేరస్తులపై పీడీ యాక్ట్ వంటి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అదేవిధంగా సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, సైబర్ క్రైమ్ ఇప్పుడు పోలీసు శాఖకు ఛాలెంజ్ గా మారిందని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సైబర్ నేరాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మారుతున్న పరిస్థితుల్లాగే నేరాలు జరుగుతున్న విధానం కూడా మారిందని, నేరగాళ్లు సైతం కొత్త కొత్త టెక్నాలజీని అనుసరిస్తూ నేరాలు చేస్తున్నారని, ఇది పోలీసులకు సవాలుగా మారిందన్నారు. ఇందులో విద్యావంతులు ఎక్కువ నష్టపోతున్నారని అన్నారు. తెలంగాణలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పోలీసు యంత్రాంగం, ప్రత్యేక విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. వాహనదారులు వేగ పరిమితులు పాటించాలని, ముఖ్యంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా అమలు చేయాలని, హెల్మెట్, సీట్ బెల్ట్



వాడకం తప్పనిసరి అని డీజీపీ స్పష్టం చేశారు. మద్యం తాగి వాహనాలు నడపడం, అతివేగం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వాడకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు."అరైవ్ అలైవ్, డిఫెన్సివ్ డ్రైవింగ్ అవగాహన కార్యక్రమాల ద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గయని అన్నారు. రోడ్డు భద్రత కోసం ఈగల్ తరహాలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ బ్యూరో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో నమోదవుతున్న నేరాల ధోరణులను, వాటిలో ఉన్న లోపాలను డీజీపీ సమగ్రంగా విశ్లేషించి, దర్యాప్తు నాణ్యత, సత్వర విచారణ, సాంకేతిక వినియోగం, ప్రజల భాగస్వామ్యం పెంపుదల ద్వారా మరింత సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలని అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం పోలీస్ కమిషనర్ జిల్లా పోలీసింగ్, నేరాల ధోరణులు, సాంకేతిక ఆధారిత పోలీసింగ్, ట్రాఫిక్ నిర్వహణ, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నియంత్రణ తదితర అంశాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా 2026లో 1,700 కిలోల గంజాయి, 2025లో సుమారు 4,000 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ కమిషనర్ వివరించారు. సమావేశంలో ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఈగల్ ఫోర్స్ ఎస్పీ గిరిధర్, అడిషనల్ డీసీపీలు రామానుజం, కుమారస్వామి, విజయబాబు,ఏసీపీలు వసుంధర యాదవ్, రమణమూర్తి, తిరుపతి రెడ్డి, సారంగపాణి, మహేష్, శ్రీనివాసులు, సర్వర్, సత్యనారాయణ, సుశీల్ సింగ్, నర్సయ్య పాల్గొన్నారు.

# రాజ్యాధికారంతోనే విశ్వబ్రాహ్మణులకు మనుగడ

**-నాలుగైదు శాతం ఉన్న విశ్వర్మీయులను విస్మరిస్తారా?**
**-మండలి ప్రతిపక్ష నేత మధుసూదన్ చారి**
**-రౌండ్ టేబుల్ సమావేశంలో 6 తీర్మానాలు ఆమోదం**

ప్రతిజ్ఞ జూలై 07 హైదరాబాద్:

విశ్వబ్రాహ్మణులు ఒక శక్తిగా ఎదగాలని, రాజ్యాధికారంలో వాటా చేజిక్కించుకోవాలని శాసనమండలి ప్రతిపక్ష నేత,ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి పిలుపునిచ్చారు. రాజ్యాధికారంతోనే ఏ కులానికైనా గుర్తింపు,మనుగడ ఉంటాయన్నారు.ఐదు వృత్తులను వేర్వేరు కులాలుగా చూపెట్టి. విశ్వకర్మ జాతి జనాభాను తక్కువ చేసి చూపెట్టడం అత్యంత దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో కేవలం రెండు శాతం ఓట్లే అధికారాన్ని తారుమారు చేస్తున్న తరుణంలో రాష్ట్ర జనాభాలో 4-5 శాతం ఉండే విశ్వబ్రాహ్మణులు ఎన్నికల్లో కీలకంగా మారతారని వక్తలు పేర్కొన్నారు.మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో విశ్వకర్మ కమ్యూనిటీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండో రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ తొలి శాసనసభాపతి పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు తంగెళ్లపల్లి రవి హాజరై...విశ్వబ్రాహ్మణుల కులం గుర్తింపు,ఐక్యత గురించి మాట్లాడారు.గ్లోబల్ విశ్వకర్మ ఎన్ఆర్ఐ ప్రతినిధి చైతన్య కూడా పాల్గొని,తన సామాజిక వర్గం అభ్యున్నతికి తనవంతు కర్తవ్యాన్ని నిర్వర్తిస్తానన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో భాగంగా ముఖ్యమైన ఎజెండాగా ఆరు తీర్మానాలను ప్రవేశపెట్టి, ఆమోదించుకున్నారు. ఇందులో ప్రధాన తీర్మానంగా ఐదు వృత్తులైనా ఒక్కటే కులం...అదే విశ్వకర్మ, విశ్వబ్రా హ్మణుల కులం అని చాటిచెప్పారు. విశ్వకర్మల వృత్తులను భావితరాలకు



చాటిచెప్పేందుకు మ్యూజియం ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించాలని, వృత్తులను పరిరక్షించాలని, ఆర్థికంగా అండగా నిలవాలని తీర్మానాలు ఆమోదించారు. చివరగా తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ పేరుతో అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు.పాలకులు తమ తప్పులను సరిదిద్దుకోని పక్షంలో,పోరాటానికి సన్నద్ధమవ్వాలని, న్యాయమైన డిమాండ్ల సాధనకు రాజకీయ నాయ కులను, ప్రభుత్వాన్ని కలిసి ఒత్తిడి చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రసంగించిన వక్తలంతా ముక్తకంఠంతో నినదించారు.వచ్చేనెలలో మూడో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు. సమావేశంలో జర్నలిస్ట్ మరియు పారిశ్రామిక వేత్త దేవరకొండ కాళిదాస్,విశ్వకర్మ వేదిక వ్యవస్థాపకులు ఆడ్లూరి రవీంద్రా చారి, రచయితల సంఘం నుంచి గాజోజు నాగభూషణం, కుందారం గణేశాచారి, ఉపేంద్రా చారి, దుబ్బాక కిషన్‌రావు,ప్రముఖ ఆంకోలాజిస్ట్ డాక్టర్ చింతమడక సాయిరాం, వేదాస్ అధ్యక్షుడు కుమారస్వామి, సదాశ్రీ తదితరులు పాల్గొని విశ్వబ్రాహ్మణులు ఐక్యమత్యం కావాలన్నారు.

# బీజేపీ బీఆర్ఎస్ ఒక్కటే



**-బీజేపీ నేతలకు దమ్ముంటే కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ జరిపించాలి**

జులై 7 ధర్మపురి :

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి దమ్ముంటే రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పై తీర్మానం చేసి సిబిఐ విచారణకు పంపిన అంశంపై విచారణ జరిపించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు. బంజారాల శీత్ల పండుగ సందర్భంగా మంగళవారం పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం లంబాడి తండాలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పై బిజెపి నాయకులు చేస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ విచారణ కొరకు తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే ఇప్పటివరకు విచారణ ముందుకు సాగడం లేదని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.కాళేశ్వరంపై సీబీఐ విచారణ కేంద్ర ప్రభుత్వం ఆదేశిస్తేనే బీజేపీ బీఆర్ఎస్ ఒకటి కాదని భావిస్తామని లేదంటే రెండు పార్టీలు ఒకటేనని ప్రజలకు వివరిస్తామని మంత్రి తెలిపారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామిపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

**-చెన్నూరు కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక**



ప్రతిజ్ఞ జూలై 07 చెన్నూరు :

చెన్నూరు పట్టణం, మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక కొందరు బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర కార్మిక, ఉపాధి,గనుల శాఖ మంత్రి జి వివేక్ వెంకటస్వామిపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని చెన్నూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చెన్నూరు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సోమనపల్లి గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు,చెన్నూరు పట్టణంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం,బస్సు డిపో, అంబేద్కర్ చౌక్ నుంచి చెరువు కట్ట వరకు రోడ్డు విస్తరణ,అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణం, అమృత్ పథకం కింద మూడు తాగునీటి ట్యాంకుల నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ అభివృద్ధిని జీర్ణించుకోలేక కొందరు బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.మైనారిటీ హాస్టల్‌కు వెళ్లి భోజనం చేసిన అనంతరం రాత్రివేళ విద్యార్థుల ప్లేట్లలో కారపు పొడి వేసి, ప్రతిరోజూ ఇలాంటి భోజనం అందిస్తున్నారంటూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు.హాస్టల్‌లో మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని ఎవరైనా భావిస్తే సంబంధిత అధికారులకు లేదా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయవచ్చని, అయితే మంత్రి, ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న సమయంలో అక్రమాలకు,ఇసుక దందాకు పాల్పడిన మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్‌ను మంత్రి వివేక్ వెంకట స్వామి పార్టీ నుంచి సస్పెండ్ చేశారని గుర్తు చేస్తూ,వ్యక్తిగత కక్షతో మంత్రిపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు.విద్యార్థులకు సంబంధం లేని వ్యక్తులు రాత్రి వేళ హాస్టల్‌లోకి దౌర్జన్యంగా ప్రవేశిస్తే వారిపై వెంటనే పోలీసు కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తరహా రౌడీ రాజకీయాలను బీఆర్ఎస్ నాయకులు అనుసరిస్తున్నారని, ప్రజాస్వామ్యంలో ఇటువంటి బెదిరింపు రాజకీయాలకు స్థానం లేదని విమర్శించారు. మంత్రి వివేక్ వెంకట స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసి పరుష పదజాలంతో దూషించిన వ్యక్తులపై వెంటనే పోలీసు కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అసత్య ప్రచారాలు,వ్యక్తిగత దూషణలు కొనసాగితే కాంగ్రెస్ పార్టీ తగిన విధంగా స్పందిస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్దింటి శ్రీనివాస్, బెల్లంకొండ కరుణాసాగర్, అంకా గౌడ్,లింగంపల్లి మహేష్,పాతల నాగరాజ్,చెన్నూరు రాజేష్,చెన్న వెంకటేష్, తనుగుల సతీష్, సలీం, సాహిర్,ఖలీల్,కరీం, ఇబ్రహీం,తనుగుల రవి, సుంకరి సంతోష్, బ్రహ్మయ్య,మున్సిపల్ కౌన్సిలర్లు అజ్జు, పెండ్యాల సాగర్, కో-ఆప్షన్ సభ్యులు సాధన, బోయిన కృష్ణ, సాహిర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ దొంగల ముఠా అరెస్ట్

ప్రతిజ్ఞ నిజామాబాద్ జూలై 07:



పొద్దంతా పాత ఇనుప సమన్లు కొంటామని గ్రామాలలో రెక్కీ నిర్వహిస్తారు. రాత్రి అయ్యింది అంటే చాలు అసలు పనికి దిగుతారు. ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం చేయడానికి కావలసిన పరికరాలను సామాగ్రిని తరలించేందుకు కావలసిన వాహనాన్ని తీసుకొని బయలు దేరుతారు.చివరికి వారి బండారం బయట పడింది.ఆరుగురు దొంగల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశామని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య వెల్లడించారు.ఆర్మూర్ ఏసిపి కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో సిపి సాయి చైతన్య మాట్లాడుతూ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ను ధ్వంసం చేసి అందులోని రాగి కాయిల్స్ ను దొంగతనం చేస్తున్న ఆరుగురు దొంగల ముఠా ను పోలీసులు అరెస్ట్ చేశారన్నారు .దొంగతనాలకు ప్రోత్సహించి దొంగలించిన కాపర్ కాయిల్స్ ను కొనుగోలు చేసే వారిని అరెస్ట్ చేసినట్టు పోలీస్ కమీషనర్ సాయి చైతన్య వెల్లడించారు.ఆర్మూర్ డివిజన్ పరిధిలోని పాలు ట్రాన్స్ఫార్మర్ల దొంగతనానికి పాల్పడే ఆరుగురు సభ్యులు కలిగిన దొంగల ముఠాను ఆర్మూర్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ట్రాన్స్ఫార్మర్ దొంగతానికి ఉపయోగించే పని ముట్లతో పాటు,వాటిని తరలించేందుకు ఉపయోగించిన వాహనాలను,ఐదు ,సెల్ ఫోన్లతో పాటు 70 కేజీల కాపర్ ను స్వాధీనం చేసుకున్నట్టు పోలీస్ కమిషనర్ సాయిచైతన్య వెల్లడించారు. ఆర్మూర్ కేంద్రంగా ఏర్పడ్డ ఈ ముఠా ట్రాన్స్ఫార్మర్ లను ధ్వంసం చేసి కాపర్ కాయిల్స్ దొంగతనం చేసి విక్రయించి డబ్బు పొందే వారని తెలిపారు.కర్రే వినోద్ కుమార్, అంద్రాసి నవీన్, గుంజోల్ల ఈశ్వర్, బాజ హరిప్రసాద్, కర్రే విజయ్ కుమార్, మూల దుర్గాప్రసాద్ రెడ్డి, అబ్దుల్ వసీం హైమద్ అలియాస్ తిల్లి బాబా అనే వ్యక్తులు ఆర్మూరు కు చెందిన వారు ముఠాగా ఏర్పడ్డారు. వీరిపై గతం లో పలు స్టేషన్లలో ఇది వరకే కేసులున్నాయని తెలిపారు.ఈ కేసు చేదించుటలో ముఖ్య పాత్ర పోషించిన సిబ్బందిని అభినందించారు.